జి. రామలక్ష్మి, హైదరాబాదు

## ధర్మగిరి క్షేత్ర మహిమ

హైద్రాబాద్ బస్‌డిపోకి ఇరవైనాలుగు కిలోమీటర్ల దూరంలో షంషాబాద్ అనే గ్రామం వుంది. ఆ గ్రామానికి సుమారు నాలుగు కిలోమీటర్ల లోపునే ధర్మగిరి క్షేత్రం ఉంది. శ్రీ షిర్డిసాయి ధర్మగిరిలో వేంచేసి ఉండటం వలన ధర్మసాయిగా పేరుపొందారు. ఆ ధర్మగిరి క్షేత్రంలో ధర్మగంట చేతబూని, ధర్మాన్ని కాపాడడానికీ, ధర్మాన్ని నిలపడానికీ తాను వేంచేసియున్నానని తెలియజేసే విధంగా ఉంటుంది. శ్రీ షిర్డిసాయి దివ్యమంగళ విగ్రహం. హైద్రాబాద్‌లో చార్మినార్ దగ్గర నుంచి, కోఠీ దగ్గర నుంచి ప్రతి అరగంటకో బస్ చొప్పున ధర్మగిరి క్షేత్రానికి బస్సులున్నాయి.

ఈ క్షేత్రానికి వచ్చి, శ్రీసాయిని దర్శించిన వెనువెంటనే కోరికలు తీరటం, ఆరోగ్యాలు బాగుపడటం, రోగాలు నివారణ కావటం జరగటం వలన పెద్దగా వసతులు అక్కడ లేకపోయినా కూడా భక్తులు తమ కోరికలు తీర్చుకోవడం కోసం తండోపతండాలుగా వస్తూ, స్వస్తత, జయం, విజయం పొందటం, అవి పత్రికా ముఖంగా వెల్లడిచేయం నిత్యం జరుగుతూ వుంటాయి.

ఆ క్షేత్రంలో అడుగిడితే చాలు 'సర్వాభీష్టాలు నెరవేరడమేకాక, పరీక్షలు పెట్టేందుకు వచ్చేవారికే పరీక్షలు జరగటం మరీ విడ్డూరం. ఏది ఏమైనా అందరూ తమ తమ కోరికలు తీర్చుకుంటూ ఉపశమనం పొందే ఏకైక క్షేత్రంగా పేరు పొందింది. అంతటా అతి త్వరలో ఎంతో పేరుగాంచిన మహా మహిమాన్విత క్షేత్రం ఈ ధర్మగిరి క్షేత్రం.

పెళ్ళిళ్ళు కానివారికి అతి త్వరలోనే పెళ్ళిళ్ళు కుదరడం, ఉద్యోగాలు లేనివారికి ఉద్యోగాలు రావడం, ఆదాయాలు పెరగడం ఇలా ఒకటేమిటి మనిషి యొక్క కోరికలు ఏవైనాసరే ఆ గిరిని చేరినంతనే శీఘ్రంగా తీరిపోవటం వలన మహా మహిమాన్విత ధర్మక్షేత్రంగా పేరుపొందింది ఈ క్షేత్రం! ఆ గుడి ప్రాంగణంలో చుట్టూరా యింకా చాలా ఆలయాలు ఉన్నాయి.